


"రెండు రోజులు సెలవు పెట్టాలమ్మా!"

ఝాన్సీ గుమ్మం ఇవతలికి వస్తూ, "నెలాఖరు కదా? పని హెవీగా ఉంటుందినాన్నా" అంది నెమ్మదిగా అయిష్టతని ధ్వని యింపజేస్తూ.

"ఏమైనా సరే-మనం బయల్దేరాలమ్మా! మంచి సంబంధమని కుమారస్వామి రాశాడు. మనం కావాలనుకున్నప్పుడు సంబంధాలు వస్తాయా?"

ఝాన్సీ తండ్రికి ఏంసమాధానం ఇవ్వలేదు. వంటింటిలోకి వెళ్ళింది.

ధనలక్ష్మి డైనింగ్ టేబుల్‌మీద వడ్డిస్తోంది.

సత్యకీర్తికి అరవై దాటుతున్నాయి. సెంట్రల్ గవర్నమెంటులో పెద్ద ఉద్యోగంచేసి రిటైరయ్యాడు. ఝాన్సీ ఏకైక సంతానం.

ఒక ప్రయివేటు కంపెనీలో బ్రాంచి మేనేజర్‌గా పని చేస్తోంది. సత్యకీర్తి ఎదిగిన కూతురికి రెండేళ్ళనుంచి సంబంధాలు చూస్తున్నా, పెళ్ళి కొడుకులలో ఏదో వంక కనిపిస్తోంది. అందం, చదువు, హోదా వున్న కూతురికి అంతకంటె హెచ్చు స్థాయిలో

సంబంధం చెయ్యాలని ప్రయత్నిస్తున్నాడు.

యూనీస్ చెయ్యి కడుక్కొని లేచింది.

ధనలక్ష్మి వక్కపొడి యిస్తూ, "నాలుగింటికి వచ్చెయ్! సూట్ కెస్ సర్దివుంచుతాను" అని చెప్పింది.

ఇక తను ఏమనడానికి లేదని

బీరువాలో పెట్టేసి మామూలు చీరలు వేసింది.

యూనీస్, సత్యకీర్తి బస్సు స్టాండుకి వచ్చారు.

ప్రొద్దుట పదిన్నరకి హైద్రాబాదు చేరుకున్నారు. ఎలైటింగ్ స్టాండ్ లో కుమారస్వామి రిసీవ్ చేసుకున్నాడు వారిని.

# కాలమాగిన సమయం

— చెళ్లూరి సీతారాజేశ్వరరావు

అర్థమైంది. తిరస్కరించడానికి పెద్ద కారణమూ లేదు. వయసు అజ్ఞాతంగా అప్పుడప్పుడు వివాహాన్ని గుర్తు చేస్తోంది. కొన్ని రాత్రులు ఇబ్బందిగా కూడా ఉంటున్నాయి.

మూడురోజుల సెలవు మధ్యాహ్నం అసిస్టెంటు మేనేజర్ కి అందజేసి, నాల్గింటికి ఇంటికి వచ్చేసింది యూనీస్.

"డీలక్స్ కి రిజర్వు చేయించానమ్మా! మరో గంటలో బయల్దేరదాం." వరండాలో 'హిందూ' చదువుతున్న సత్యకీర్తి చెప్పాడు.

యూనీస్ తల్లి సర్దిన సూట్ కేస్ తెరచి చూసింది. పట్టుచీరలు, నగలు కనిపించాయి. అవి తీసి

ఆటోలో మసాబ్ టాంకు బయలుదేరారు. కుమారస్వామి రైల్వే కాంట్రాక్టరు. నిర్వాకస్థుడు. కాంట్రాక్టు పనులు కొడుక్కి అప్పగించి, తను విశ్రాంతి తీసుకుంటున్నాడు తృప్తిగా.

కుమారస్వామి యిల్లు బంధువులతో నిండి వుంది. అంత మందిలో చొరవగా తిరగడం యూనీస్ కి చేతకాలేదు. ఆమె బిడియం చూసి, "ఇది మా కోడలమ్మా జలజ. నీ కేం కావల్సినా దీన్ని అడుగు" అన్నాడు యూనీస్ తో కుమారస్వామి.

జలజ స్నేహశీలి కావడంతో యూనీస్ సంతోషించింది. ఆమె బెరుకు కాస్త తగ్గింది. ఆ యింట్లో

వున్న ఆడవారంతా మధ్య వయసు, ముసలమ్మలు. వారి చాదస్తం ప్రశ్నలు ఝాన్సీకి రుచించలేదు.

ఝాన్సీ స్నానం, టిఫిను అయ్యాక ఆల్బమ్, పుస్తకాలు చూస్తూ కూర్చుంది. సత్యకీర్తి ఆమె దగ్గరకి వచ్చి-"రాజేష్ ఒంటి గంటకి వస్తానని చెప్పాట్టమ్మా!" అన్నాడు.

ఝాన్సీ తలూపింది.

ఝాన్సీ భోజనం చేస్తూండగానే ఓ ముసలమ్మ, "చప్పున తయారవ్వమ్మా! వాళ్ళు వచ్చేస్తారు" అంది తొందరపడుతూ.

"నాది ఆలస్యం లేదు లెండి!"

ఝాన్సీ కనకాంబరం రంగు మాలు చీర కట్టుకుని, ఒంటిపేట గొలుసు వేసుకుంది. బొట్టు తప్ప యితర అలంకరణ లేం లేవు.

ఇలాంటి సన్నివేశాలలో సాదాగా వుండటం ఆమె కిష్టం.

సత్యకీర్తి, కుమారస్వామి— పెళ్ళి వారి కోసం పోర్టికోలో ఎదురు చూడసాగేరు.

ఒకటిన్నరకి ప్లిమత్ వచ్చి ఆగింది. రాజేష్ ఒక్కడే దిగి విష్ చేస్తూ లోపలికి వచ్చాడు. సత్యకీర్తి, కుమారస్వామి సాదరంగా ఆహ్వానించారు.

అంతా హాల్లో కూర్చున్నారు. ఝాన్సీ విష్ చేసి కూర్చుంది వచ్చి.

రాజేష్ ఫలహారం తీసుకోలేదు. "టీ యివ్వండి చాలు. లంచ్ లేటయింది" అన్నాడు.

కుమారస్వామి బంధువులంతా గుమ్మం చుట్టూ మూగివున్నారు. పెళ్ళి చూపుల గురించి వారిలో వారు చర్చించుకుంటున్నారు.

కుమారస్వామి రాజేష్‌ని కుశల ప్రశ్నలు అడుగుతున్నాడు.

రాజేష్, ఝాన్సీ ఎదురెదురుగా వున్నా, చుట్టూ జనం వుండటం వల్ల దొంగ చూపులు చూసుకుంటున్నారు.

"ఏమైనా అడగవయ్యా!" కుమారస్వామి అన్నాడు.

"అభ్యంతరం లేకపోతే— ప్రత్యేకంగా మాట్లాడతాను."

"దానికేముంది? అమ్మాయ్! మేడ మీదకి వెళ్ళండి." కుమారస్వామి చెప్పాడు ఝాన్సీ కేసి చూసి.

ఝాన్సీ ముందర వెళ్ళింది. రాజేష్ ఆమెని అనుసరించాడు. గదిలో ఫ్యాను వేసింది. రాజేష్ వచ్చి కూర్చున్నాడు.

"పెళ్ళి గురించి మీ అభిప్రాయం ఏమిటి?" సూటిగా అడిగాడు.

ఝాన్సీ కేం సమాధానం చెప్పాలో తోచలేదు. రాజేష్

రెట్టించి అడుగుతూ, "ఇక్కడికి పూర్తి యిష్టం మీదనే వచ్చారను కుంటాను" అన్నాడు.

ఝాన్సీ తలూపింది.

"మీరు వుద్యోగం ఎందుకు చేస్తున్నారు? డబ్బుకా? గ్లామర్‌కా? అవసరమా?"

"కాలక్షేపం."

"కాలక్షేపానికి ఫైన్ ఆర్ట్స్ వున్నాయి. డబ్బు కోసమే చేస్తున్నారు అనుకుంటున్నాను. లేదా హోదా కోసం. మీకా రెండూ యిష్టమా?"

ఝాన్సీ యిబ్బందిగా చూసింది.

"నిర్మొహమాటంగా మాట్లాడు కుందాం. నేను ప్రాక్టికల్ మనిషిని. అందుకే మా నాన్నగారు పోయే టప్పటికి మునిగిపోయే వ్యాపారాన్ని నిలబెట్టగలిగాను." రాజేష్ సిగరెట్ ప్యాకెట్ తీసి, "మీకు అభ్యం తరమా?" అడిగాడు.

"లేదు."

రాజేష్ సిగరెట్ వెలిగించు కున్నాడు. "మీరు ప్రశ్నిస్తే జవాబి స్తాను. నా విషయాలు అడగ వచ్చు."

ఝాన్సీలో కన్నె సిగ్గు తొంగి చూసింది. రాజేష్ భౌతికంగా, మానసికంగా ఆమెకి నచ్చాడు. మనసు తీయ తీయగా సన్నాయి పాడుతోంది. దాని వల్ల అతడితో మాట్లాడటానికి బిడియంగా వుంది.

"నన్ను మనస్ఫూర్తిగా యిష్ట పడుతున్నారా?"

తలూపింది.

"చీకటి వెలుగుల్లో మీ స్నేహం లభిస్తుందన్న మాట!"

"తప్పకుండా."

"అంటే నా అంతస్థుని, హోదాని,డబ్బుని కాక నా వ్యక్తిత్వా నికే మీరు యిష్టపడుతున్నారన్న మాట! నేను అలా భావించ వచ్చా?"

"సందేహం లేదు. భౌతిక విలువలు నాకు ముఖ్యం కాదు."

"ఐసీ....మిమ్మల్ని యింకా వెయిటింగ్ చేయించడం నా కిష్టం లేదు. మీరు నాకు నచ్చారు. మీకు అభ్యంతరం లేకపోతే పెళ్ళి చేసు కుందాం."

"థాంక్స్యూ!"

"నమస్తే! తిరిగి కలుసు కుందాం." రాజేష్ మెట్ల వైపు దారి తీశాడు.

హాల్లోని వారందరూ ఫీరికేసి ఆశ్చర్యంగా చూడసాగేరు. రాజేష్ కారు దగ్గరికి దారి తీశాడు. కుమార స్వామి, సత్యకీర్తి రాజేష్ దగ్గర కెళ్ళారు.

"ఎక్కండి! టాంక్ బండ్

కేసి వెళదాం." రాజేష్ డోర్ తీశాడు.

*　　*　　*

సత్యకీర్తి, ధనలక్ష్మిల ఆనందానికి అంతులేదు. రాజేష్ సంబంధం కలిసిరావడం వారికి ఏనుగు నెక్కినట్లుంది. తమకంటె ఎన్నో రెట్లు ఎక్కువ సంబంధం. రాజేష్ ఏకాకి. రెండు మూడు ఫ్యాక్టరీలున్నాయి. సత్యకీర్తి కనిపించిన వారికల్లా కాబోయే అల్లుడి గురించి చెప్పడంతోనే సరిపోతుంది. ముహూర్తానికి ఇంకా మూడు నెలల వ్యవధి ఉంది.

ఓ రోజు ఝాన్సీ ఆఫీసు డెస్కు ముందు ఉంది. అసిస్టెంటు మేనేజర్ వచ్చి విష్‌చేసి కాగితాలు ఇస్తూ, "హెడ్ ఆఫీసువాళ్ళు రాజారావుని క్లర్కుగా అప్పాయింటు చేస్తూ ఆర్డర్స్ పంపించారు మేడం! అతను వచ్చాడు. పంపించమంటారా?" అని చెప్పాడు.

కాగితాలు చూస్తూ తలూపింది.

"గుడ్‌మార్నింగ్ మేడం!"

తెలుసున్న కంఠధ్వనికి తల ఎత్తింది. రాజేష్! నిర్ఘాంతపోయింది. అవునా-కాదా అని మీమాంస పడిపోయింది.

"ఆ రాజేష్‌నే ఈ రాజారావుని." నవ్వుతూ కుర్చీలో కూర్చున్నాడు రాజేష్.

ఝాన్సీకి అయోమయంగా ఉంది.

"మిమ్మల్ని ఇదే వూర్లో రెండుసార్లు చూశాను. పెళ్ళి చేసుకోవాలనిపించింది. కుమారస్వామి ద్వారా నాటకం ఆడాను-పెద్ద పొజిషన్‌లోవున్న వాడిలా. నిజం చెప్పాలంటే నాకీ ఉద్యోగం దొరకడమే గగనమైంది."

ఝాన్సీ ఏం మాట్లాడలేదు.

"మిమ్మల్ని చాలా నిరాశపెట్టి వుంటాను. క్షమించాలి! జాయినింగ్ రిపోర్టు తీసుకోండి. నామీద కోపంతో రిజక్టు చేస్తే, చాలా ఇబ్బంది పడిపోతాను. ఎన్నో సిఫార్సులతో దొరికిందీ ఉద్యోగం."

ఇంటర్‌కామ్‌లో అసిస్టెంట్ మానేజర్‌తో మాట్లాడి- "అసిస్టెంట్ మేనేజర్ని కల్సుకోండి. మీ వర్కు గురించి చెబుతారు."

రాజారావు వెళ్ళిపోయాడు.

బిజినెస్ రిప్రజెంటేటివ్‌లు రావడంతో, ఝాన్సీకి రెండు గంటలపాటు వూపిరి తిరగలేదు. వాళ్ళు వెళ్ళిపోయాక రిలాక్స్‌గా కూర్చుంది.

రాజారావు గుర్తు వచ్చాడు.

'ఇప్పుడు తనేం చేయాలి? అతడి మోసాన్ని తనవాళ్లు హర్షిస్తారా?

తాంబూలాలు కూడ పుచ్చేసుకున్నారు. ఈ పరిస్థితిలో ఏం జరుగుతుంది?'

ఝాన్సీకి ఆలోచించడానికే భయంగా వుంది.

"రావచ్చునా?" రాజారావు బయట ఆగాడు.

ఝాన్సీ సర్దుకుని కూర్చుంది. "రండి!"

"మన పెళ్ళి కాన్సిల్ అయిందని భావించ వచ్చునా?" రాజారావు అడిగాడు.

"ఏం?"

"మీ మూడ్‌ని బట్టి అనుకున్నా!"

"మీరు చేసింది సవ్యమైనదని భావిస్తున్నారా?"

"మిమల్ని పొందడానికి అలా చేశాను."

ఫోన్ రింగయింది. ఝాన్సీ అందుకుని, "రండి- ఖాళీగానే వున్నాను. ఇవాళ మీ కన్‌సైన్‌మెంటు పూర్తిచేస్తాం" అంది.

"మీరు పనిలో వున్నారు. తర్వాత కల్సుకుంటాను" రాజారావు వెళ్ళిపోయాడు.

పావు తక్కువ నాలుగయింది. టైపిస్టు లూసీ, స్టెనో జీవకళ లోపలికి వచ్చారు. "శుభాకాంక్షలు మేడం!" అన్నారు.

"దేనికి?"

"మీరు రాజారావుగార్ని పెళ్ళి చేసుకుంటున్నారట కదా! ఆయనే చెప్పారు. మీ విశాల హృదయానికి ముగ్ధులవుతున్నాం—క్రింది స్థాయిలో వ్యక్తికి చోటు యిచ్చినందుకు."

"మీరు తొందర పడలేదు కదా?" జీవకళ సందేహం వ్యక్తం చేసింది.

ఝాన్సీ నవ్వి వూరుకుని, ఆఫీసు ఫైలు అందుకుంది. వాళ్ళు వెళ్ళిపోగానే కాలింగ్ బెల్ నొక్కింది. జవాను లోపలికి వచ్చాడు.

"రాజారావుగార్ని పిలు."

జవాను వెంటనే తిరిగి వచ్చాడు. "ఆయన టేబిల్ దగ్గిర లేరమ్మా! టీకి వెళ్ళారట. రాగానే రమ్మని చెప్పాను."

పావుగంటయింది.

"పిలిచారా?" రాజారావు వచ్చాడు.

ఝాన్సీ వెంటనే ఏం మాట్లాడలేదు. జవాను 'లిమ్కా' తెచ్చి టేబిల్ మీద పెట్టాడు. "తీసుకోండి" అంది ఝాన్సీ అందుకుని.

"మీ పెళ్ళి వార్త నలుగురికి ముచ్చటించి నట్లున్నారే!" నెమ్మదిగా అంది.

రాజారావు నవ్వాడు. "మన పెళ్ళి వార్త! కాని మీకు యిబ్బందిగా వున్నట్లుంది. అవునులెండి! ఆఫీసరుగా వుంటూ గుమాస్తాని కట్టుకోవడం మాటలా? మీరు బాధపడవద్దు. మీ కిష్టం లేకపోతే కాన్సిల్ చేసుకుందాం."

"పెళ్ళి కూడా ఉద్యోగం లాంటిది, వ్యాపారం లాంటిది అనుకుంటున్నారా?"

"మీకు రిస్క్ యిచ్చాను. దానికి చాలా బాధ పడుతున్నాను."

"మీరు ఫీలవుతున్నారు గాని నాకేం అభ్యంతరం లేదు."

"ఝూన్సీ!" సంతోషంగా చూశాడు.

"నిర్ణయాలు మార్పు చేసుకునే అవకాశవాదిని కాను నేను."

"కాని, నాకు అభ్యంతరం వుంది. ఇదే ఆఫీసులో నేను గుమాస్తాగా, మీరు ఆఫీసరుగా వుండటం నన్ను ఛాలంజి చేస్తుంది ప్రతి క్షణం."

ఝూన్సీ కాగితం అందుకుని ఏదో వ్రాసింది.

"ఏమిటి వ్రాశారు?" ముందుకు వంగాడు.

"నా రాజీనామా! ఇక మీకు బాధ లేదనుకుంటాను."

రాజారావు లేచి డెస్క్ మీద కూర్చున్నాడు. ఝూన్సీని దగ్గరగా తీసుకుని ముద్దు పెట్టుకున్నాడు. "నన్ను నన్నుగా యిష్టపడుతున్నారో లేదోనని గుమాస్తాగా వచ్చాను. ఇది నా కంపెనీయే కనుక అభ్యంతరం లేకపోయింది. మీరు నా పరీక్షలో విజయం సాధించారు. మిమ్మల్ని ఏదైనా కష్టపెట్టి వుంటే మన్నించండి."

ఝూన్సీ నివ్వెరపోయింది. నవ్వేస్తూ, "మీరు నాటకాల మనుషుల్లా వున్నారే. మీరు ఎవరైనా ఫర్వాలేదు- నా భర్త" అంది.

"ఇలా వ్యక్తిత్వానికి విలువనిచ్చే మనిషి దొరకడం నా అదృష్టం."

"ఇంటికి వెళదాం రండి."

బయట ప్లిమత్ ఆగివుంది. రాజారావు బయటికి రాగానే స్టాఫ్ విష్ చేశారు. అతడు కారు ఎక్కగానే ఝూన్సీ ఎక్కింది.

కారు బయలుదేరింది.

"మీ నాటకం గురించి యింట్లో చెప్పబోతున్నాను" అంది ఝూన్సీ.

"నాటకం చెప్పినా హరికథ చెప్పినాఫర్వాలేదు."రాజారావుఆమె నడుం చుట్టూ కుడిచెయ్యి పోనిచ్చి దగ్గరకి లాక్కున్నాడు. ఝూన్సీకి వుద్వేగంగా వుంది.

అది కాలమాగిన సమయం. *